నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 20, జూలై 2024 పేజీలు - 8


# నేడు ఎమ్మెల్యే రాక..



నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ మధ్యాహ్నం మూడు గంటలకు మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి విచ్చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు.అలుగునూర్ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ ప్రమాదం వలన మరణించిన పశువుల రైతులకు ఇచ్చే నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ఎన్ఎస్‌యుఐ అనుబంధ విభాగాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

### వైటిపిఎస్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఇతర

# ప్రభుత్వ పనులను త్వరగా పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*

వైటిపిఎస్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఇతర ప్రభుత్వ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన వైటిపిఎస్ ప్రభుత్వ వైద్య కళాశాల, అలాగే మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఎస్‌జిఎఫ్ కింద మంజూరైన పనులు, ఇతర ప్లాన కింద మంజూరైన ఇతర ప్రభుత్వ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. ఈ పనుల పూర్తికి గాను వంగమర్తి, గొట్టుముక్కల టీజీఎండిసి రీచుల నుండి ఎలాంటి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా అవసరమైన ఇసుకను వెంటనే పంపిచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పైన పేర్కొన్న ప్రభుత్వ పనులకు ఇసుకను పని దినాలలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పంపిచాలని, అలాగే ఇసుక పంపించే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో ఇసుక వాహనాలను పర్యవేక్షించేందుకుగాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా చేపట్టిన అన్ని సివిల్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన ఇసుకను వెంటనే ఇవ్వడం జరుగుతుందని, అదే సమయంలో ఇసుక ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా పోలీస్ రెవిన్యూ, మైనింగ్ టీజీ ఎండిసి శాఖల ద్వారా పూర్ధిస్థాయిలో పర్యవేక్షించేందుకు ఆయన ఆదేశాల జారీ చేశారు.

# నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో మరో 5 స్వచ్ఛంద కార్యక్రమాలు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణ కోసం, కాలుష్య నియంత్రణ చేయాలని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభం అయ్యాక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో నియోజకవర్గంలో వేసవికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గించాలి అదేవిధంగా పర్యావరణం కాపాడుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహి ంచటం జరుగుతుందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత మిల్లర్స్ వారి చేసుకోవాలని, అలాగే జియో ట్యాగింగ్ ద్వారా మొక్కలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 1 నుండి నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నియంత్రించడం జరుగుతుందని, వ్యాపారులకు ఆగస్టు 1 వరకు గడువు ఇవ్వడ జరుగుతుందన్నారు. ఆగస్టు 15 తర్వాత ప్లాస్టిక్ కవర్లు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఎన్ఎస్‌పి క్యాంప్ గ్రౌండ్ నందు 10 వేల మంది విద్యార్థులతో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రి అభివృది కొరకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు మా అసోసియేషన్ తరుపున ప్రతి ఒక్క మిల్లర్ బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమీషనర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

# రుణమాఫీపై క్లారిటీ లేదు

## జెడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*



రుణమాఫీపై ఎక్కడా క్లారిటీ లేదని చాలామందకి ఎగ్గొట్టారని జెడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1044 కోట్లు మాఫీ చేశారని, మరి మీరేందుకు తక్కువ చేశారని, లబ్దిదారులను కుదించే కుట్ర చేశారని అన్నారు. రాహుల్ గాంధీతో సభకంటే ముందు అందరికి రుణాలు మాఫీ చేసి ఆ తర్వాత సభ పెట్టాలన్నారు. హరీష్‌రావు ఆగస్టులోపు రుణమాఫీతో పాటు 6 గ్యారెంటీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఒకవేల మీరు నెరవేరిస్తే శాసనసభ సభ్యత్వానికి రాజీనామ చేసి మేధావుల చేతికిస్తానని, హామీలు నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి పదవికి, రాజీనామా చేయాలన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ అమలు చేసి హరీష్ రావును రాజీనామా చేయమనటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే అందరికి 100% రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఐసీడీఎస్ మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు నిరంజన్ వలి, బక్క పిచ్చయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రీ, రంజిత్, నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు బొనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వారంలో డిండికి 108 వాహనం అందిస్తా

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

వివరాలు 8లో

### పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం చేసిన

# నలుగురు జిపి కార్యదర్శులకు, ముగ్గురు ఎంపీలకు షోకాజ్ నోటీసులు

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు

### నోటీసులు జారీ చేసిన డిపిఓ

### విధులు పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : గ్రామాలలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురు యం.పి.ఓ.లకు, నలుగురు కార్యదర్శి లకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశానుసారం జిల్లా పంచాయతీరాజ్ అధికారి శుక్రవారం షోకాజు నోటీస్ జారీ చేసారు. తమ మండల పరిధిలోని పంచాయతీ లను సరియైన పర్యవేక్షణ చేయనందున మునగాల మండలం యం.పి.ఓ. భూపాల్ రెడ్డి, మట్టంపల్లి మండలం యం.పి.ఓ. ఆంజనేయులు, నడిగూడెం యం.పి.ఓ. దుర్గప్రసాద్‌లకి అలాగే గ్రామాలలో పారిశుధ్యం సరిగ్గా లేనందున హుజూర్‌నగర్ మండలం, వేపల సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిజ కుమారి, హుజూర్‌నగర్ మండలం, శ్రీనివాస పురం గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్, మునగాల మండలం తాడ్వాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.సతీష్, నడిగూడెం మండలం, తెల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ కుమారి లకు సోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. అదేవిధంగా ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మునగాల మండల మెడికల్ అఫిసర్ ఆర్.రవీందర్‌ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సస్పెండ్ చేసినట్లు సమాచారం.

# రాజకీయాలకు అతీతంగా డిసిసిబి చైర్మన్ కుంబం శ్రీనివాస్ రెడ్డి

## రాజకీయాలకతీతంగా డీసీసీబీ అభివృద్ధికి కృషి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ డిసిసిబి బ్యాంకును సభ్యుల సమిష్టి కృషితో రాజకీయాలకు అతీతంగా మూడువేల కోట్ల టర్నోవర్తో ముందుకు తీసుకు వెళ్తామని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో జిల్లా సహకార కేంద్ర 103 మహాజన సభను నూతనంగా ఎన్నికైన చైర్మన్ మొదటిసారిగా నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. గత చైర్మన్ ఆధ్వర్యంలో కూడా సమిష్టి కృషితో 23 వందల కోట్ల టర్నవర్తో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉంచామని ఎన్‌పి ఏ విషయంలో 1:8 శాతానికి తగ్గించామని గుర్తు చేశారు. క్రాప్ లోను మూడు లక్షల వరకు పరిమితి పెంచుతామని అన్నారు. ఎల్‌టీ లోన్ల విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని టెక్నికల్ విషయం లో ఉన్న సమస్యను పరిష్కరిస్తామన్నారు. చైర్మన్‌ల ప్రోటోకాల్ విషయంలో మంత్రుల సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పంతాలు పట్టింపులు వద్దని సమస్యల పరిష్కారమే ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. సభ్యుల సలహాలు సూచనలు పాటిస్తామని ఎలాంటి సమస్యలైనా సమిష్టిగా పరిష్కరించుకుందామని తెలిపారు. రైతు క్షేమమే ప్రతి ఒక్కరి లక్ష్యమని పేర్కొన్నారు.

### అర్హులైన ప్రతి రైతుకు ఋణమాఫి, గృహజ్యోతి పథకం

# పూర్తి స్థాయిలో అమలు చేయాలి


### సిపిఐ జిల్లా నాయకులు వెంకటరమణ, మండల కార్యదర్శి కనకాచారి




డిండి, మేజర్‌న్యూస్ ; తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వ్యవసాయ ఋనాల మాపి పథకం అర్హులైన ప్రతి రైతుకు ఇవ్వాలని, గృహజ్యోతి పథకం పూర్తి స్తాయిలో ఆమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని ఆ పార్టి జిల్లా నాయకులు బోడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారిలు అన్నారు. వారు శుక్రవారం డిండి మండల శాఖ నిర్మాణ సమావేశానికి ముక్య అతిదులుగా హాజరై మాట్డాతు, కాంగ్రెస్ పార్టి ఎన్నికల వేల ప్రజలకు ఇచ్చన ప్రతి ఒక్క హామిని నేరవేర్చాలని , ప్రతి పథకం పూర్తి స్తాయిలో ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టి నాయకులు కార్యకర్తలు మండల పరదిలో శాఖల బలోపేతానికి శక్తిమించిన కృషి చేయాలని పిలుపునిచ్చారు . త్వరలో రానున్న స్తానిక ఎన్నికలకు సిద్దం కావాలని కోరారు. పార్టి ఇచ్చే ప్రతి పిలుపును , ఆదేశాను ప్రతి ఒక్కరు విదిగా విజయవంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు టి. బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ మండల సమాయ కార్యదర్శులు టి. విజేందర్ రెడ్డి, బి. శైలేశ్, కార్యవర్గ సభ్యులు కేశవులు, ఎఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యేఉలు ఎనమల్ల నవీన్, పట్టణ కార్యదర్శి లక్ష్మా రెడ్డి, గోవర్దన్, సలీమ్, గంగయ్య, లింగం తదితరులు పాల్గోన్నారు.

### ఎఐటియూసి ఆద్వర్యంలో

# గ్రామపంచాయితి సిబ్బంది ఎమ్‌పిడిఓ కార్యాలయం వద్ద ధర్నా




డిండి, మేజర్‌న్యూస్ ; ఎంతో కాలంగా పెండింగ్‌లో వున్న వేతనాలను చెల్లించాలని, గ్రామ పంచాయితి కార్మికులు శుక్రవారం ఎమ్‌పిడిఓ కార్యాలయం వద్ద ఎఐటియూసి ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియూసి జిల్లా సహాయ కార్యధర్శి నూనే వెంకటేశ్వర్లు, సిపిఐ మండల ప్రదాన కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి కార్మికులనుద్దేశించి మాట్లాడుతు, ఎంతో కాలంగా అపరిశ్రృతంగా వున్న సమస్యలను తీర్చుతు, వారికి రావల్సి పెండింగ్ వెతనాలను వెంటనే చెల్లించాలని సిపిఐ పక్షాన డిమాండ్ చేస్తున్నామని వారి ఆందోళనకు పార్టి పూర్తిగా మద్దతు పలుకుతుందన్నారు. అనంతరం వివిద డిమాండల్లో కూడిన వినతి పత్రం ఎమ్‌పిడిఓ డ్యానియల్ అందజేశారు. అదే సందర్బంలో రైతు సంరాల్లో పాల్గోంటు డిండికి వచ్చిన దేవరకొండ ఎమ్మేల్యే బాలునాయక్‌ను కల్సి వినతి ప్రతం అందజేశారు స్పందిచిన ఎమ్మేల్యే బాలునాయక్ ఇప్పటికే రాష్ట్రప్ట ముఖ్యమంత్రి నిదులు విడుదల చేవారని త్వరలో మీ ఖాల్లోకి వస్తాయని, మిగతా సమస్యలు పరిస్కరించటకు సిద్దంగా వున్నామని తేలుపుతు, మద్దతుగా రైతు సంబరాల్లో పాల్గోనాలని కార్మికులను కోరాగా వారు సంబరాల్లో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గంగాదర్, అంజి, బాల రాజ్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై నూతన బ్రిడ్జి నిర్మించాలి : సీపీఎం




వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ఉన్న బ్రిడ్జి ప్రమాదకరంగా మారిందని బ్రిడ్జిపై వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం వర్కట్‌పల్లి గ్రామంలో సీపీఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించగా వర్కట్‌పల్లి నుండి పొద్దుటూరుకు వెళ్లే లింకు రోడ్డులో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిపై నూతన బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం పొద్దుటూర్, వర్కట్‌పల్లి గ్రామాల ప్రజలతోపాటు వందలాది మంది రైతాంగం తమ పంట పొలాలకు వెళుతుంటారని ధర్మారెడ్డి పల్లి కాలువకు చెందిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారిందని ఒకవైపు గోడ మొత్తం కూలిపోయి దీని మీదుగా ప్రయాణం చేసేవారు ఎప్పుడు కాలువలో పడిపోతారో తెలియన పరిస్థితి ఉందని, రైతులు తమ ధాన్యాన్ని ఈ బ్రిడ్జి ద్వారానే రాకపోకలు సాగిస్తారని ఎలాంటి ప్రమాదం జరగకముందే ముందస్తుగా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్కకాటు, పాముకాటుకు వైద్యం అందక చౌటుప్పల్ భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సివస్తుందని వేంటనే వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని, ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, సీపీఎం సీనియర్ నాయకులు గూడురు బుచ్చిరెడ్డి, చేగూరి నరసింహ, రొండి మల్లేశం, గోగు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పై ఆర్డీవోకి వినతిపత్రం

### ఎస్ఎఫ్ఐ నాయకులు









దేవరకొండ మేజర్ న్యూస్ః ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని దేవరకొండ పట్టణ కేంద్రంలో విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో శ్రీరాములుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టలో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా నేటి వరకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు సంక్షేమ వసతి గృహాలలో ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వ విద్యార్థుల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. తక్షణమే నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం లోపు హాస్టల్ విద్యార్థులకు అందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్వో ఆర్డీవో ఆఫీస్‌ల ముందు నిరాహార దీక్షలను పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంటకేష్, ఆడెపు సిద్దు, చరణ్, ఇద్దిరాములు, సాయి, మనోజ్, మంజుల, ఉమా, శైలజ, హరిణి రమాదేవి, రేఖశ్రీ పాల్గొన్నారు.

***తిరుమలగిరి సాగర్ :*** ఎస్ఎఫ్ఐ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక



ఎమ్మార్వో కార్యాలయం ముందు 250 మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగార్జునాసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి పెండిగ్లో ఉన్న బకాయిలను, మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తుర్బాగాంధీ పాఠశాలకు సొంత భవనం లేక కడుతున్నామని పేరుతో మూడు సంవత్సరాలు కాలయాపన చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వాలు, అధికారులు, అలాగే బీసీ బాయ్స్ హాస్టల్‌కి సొంత భవనం లేక అద్దె భవనంలో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లపు బ్రహ్మం, కాష్మోళ్ల శివ, పసుపులేటి నితిన్, మోహన్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో రైతన్న ముఖంలో చిరునవ్వులు

నడిగూడెం, మేజర్ న్యూస్ రుణమాఫీతో రైతన్న ముఖంలో చిరునవ్వులతో ఆనందంగా ఉన్నారని మండల ప్రత్యేక అధికారి డీఎఫ్ఓ సతీష్ కుమార్ అన్నారు.ప్రభుత్వం రుణమాఫీ చేసిన సందర్భంగ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు.టెలి కాన్ఫరెన్స్ సమావేశానికి తాసిల్దారు హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంపీవో దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఉన్నారు.

# బుక్ స్టోర్, లేడీస్ కార్నర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన లేడీస్ కార్నర్, బుక్‌స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై లేడీస్ కార్నర్‌ను ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్. యువత స్వశక్తితో ఎదగాలనాన్రు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, నాగేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ పోస్ట్‌మాస్టర్‌కు ఘనంగా సన్మానం



గరిడేపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని సబ్‌పోస్ట్ ఆఫీస్‌లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్తున్న సబ్ పోస్ట్ మాస్టర్ ధారవత్ చందూలాల్ నాయక్‌ను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ తపాల ఉద్యోగులు సీనియర్ ఏబిపిఎం చలిగంటి పుల్లారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోస్ట్ మాస్టర్లు, పిఎలు ప్రతాప్ సింగ్, ఖాజావలి, రాంరెడ్డి, సిరాజుద్దీన్‌లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా చందులాల్ పోస్ట్ మాస్టర్‌గా మండలంలో సేవలు అందించారని తను మృధు స్వభావి, సౌమ్యుడని కొంతకాలం ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ విధులను సక్రమంగా నిర్వహించే వారని కొనియాడారు. వివిధ గ్రామాల బిపిఎంలు మాట్లాడుతూ తమకు విధుల పట్ల అంకిత భావాన్ని నేర్పించేవారని తెలిపారు. అనంతరం శాలువాలు కప్పి, పూలదండలతో సన్మానించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు చంద్రయ్య, తిరుపత య్య, బలరాం, సంజీవ్, శ్రీయాంక, రాంబాబు, తేజ్, ర మ్య, అంజయ్య, ఏబీపీఎంలు శ్రీను నాయక్, సైదులు, వనజ, కవి శ్రీలేఖ, సంధ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో విష్ణుమూర్తికి

# సంవత్సరం శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా

## చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దొంగతనం కేసులో గడ్డం విష్ణుమూర్తికి సంవత్సరం కటిన శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా దేవరకొండ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.రవీందర్ శిక్ష వేసినట్లు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం తీదేడు గ్రామంలోని కలగొని భాగ్యమ్మ ఇంట్లో గత జనవరిలో 17 తులాల వెండి చోరీ అయింది. గ్రామానికి చెందిన గడ్డం విష్ణుమూర్తి 17 తులాల పట్టా గొలుసులు చోరీ చేసినట్లు భాగ్యమ్మ భర్త సత్తయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చింతపల్లి పోలీసులు విష్ణుమూర్తి మీద కేసు ఫైల్ చేసి, విచారణ చేసి, దేవరకొండ కోర్టులో హాజర్ పరిచారు. విచారించిన దేవరకొండ కోర్టు విష్ణుమూర్తికి ఒక సంవత్సరం కటిన శిక్షతో పాటు, వేయి రూపాయల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులకు శిక్ష పడేటట్లు చేసినందుకు ఎస్ఐ యాదయ్యతోపాటు, పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి కుటుంబ సభ్యులను పరామర్శించిన కంచర్ల రామకృష్ణారెడ్డి



గుండాల, మేజర్‌న్యూస్ ః గుండాల మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి కుటుంబ సభ్యులను మురిపడిగ గ్రామంలో పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి వారి వెంట గుండాల మండల మాజీ జెడ్పిటిసి మందడి రామక్రిష్ణరెడ్డి ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం సెక్రటరీ జనరల్ అన్నెపర్తి భిక్షం, మరిపడిగ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనంతుల శేఖర్ పాల్గొన్నారు.

# సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తినందించాలి

## ఎన్ఆర్ఎస్ కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి









కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తినందించాలని ఎన్ఆర్ఎస్ కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. జూని యర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా వెల్‌కం పార్టీ నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, వైస్ ప్రిన్సిపాల్ జివి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో పురుగు మందుల వాడకం తగ్గించాలి

## ఫ్యాక్ట్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకర్




కోదాడ, మేజర్ న్యూస్ : వ్యవసాయంలో పురుగు మందుల వాడకం తగ్గించాలని ఫ్యాక్ట్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకర్ అన్నారు. కోదాడలో 90.4 రేడియో గురు ఎఫ్‌ఎంలో మాట్లాడారు. పీఎం ప్రనామ్ పథకం గురించి వివరించారు. పురు గు మందుల విపరీత వాడకం వలన కలుగుతున్న అనర్థాల గురించి వివరించారు. సేంద్రీయ సాగు పద్దతుల గురించి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఆఫీసర్ శ్రావణ్, ఎఫ్‌ఎం రేడియో ఫౌండర్ బాదె రాము పాల్గొన్నారు.

# సమస్యల విష వలయంలో లక్ష్మీపురం ఇందిరమ్మ కాలనీ

## భయాందోళనల మధ్య ప్రజలు

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



కోదాడ, మేజర్‌న్యూస్ : అప్పట్లో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మంత్రి ఉత్తమ్ చొరవతో పట్టణ శివారు లక్ష్మీపురంలో ఇందిరమ్మ కాలనీ పేరుతో రాష్ట్రంలో అతి పెద్ద లే-అవుట్ ఏర్పాటుచేసి పేద, మధ్య తరగతి ప్రజలకు ఇళ్ల పట్టా లు ఇచ్చారు. ఇందిరమ్మ పథకం క్రింద పలువురు పేదలు పక్కా ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. 2వ వార్డు పరిధిలోకి ఇందిరమ్మ ఆదర్శ కాలనీ వస్తుంది. గత మునిసిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ 2వ వార్డు కౌన్సిలర్‌గా వ్యవహరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అవిశ్వాసం పెట్టడం శిరీష లక్ష్మీనారాయణ మాజీ మునిసిపల్ చైర్మన్ కావడం చకచకా జరిగిపోయాయి. ఇదిలా ఉంటే కాలనీలో పలు వీధులకు సీసీ రోడ్లు, వీధి దీపాలు లేవు. ఎక్కడ పడితే అక్కడ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరగడం, ఊరు బయట పొలాల మధ్య కాలనీ ఉండడంతో విష సర్పాల బెడద ఎక్కువగా ఉంది. రోడ్లు, వీధి దీపాలు లేకపోవడం, పిచ్చి మొక్కల కారణంగా ఇళ్ళ మధ్యలో పాములు తిరుగుతున్నాయి. ఇంట్లో భర్త పనినిమిత్తం బయటకి వెళ్లడం, ఇంట్లోకి పాము దూరడంతో మహిళలు భయంతో తమ భర్తలకు ఫోన్లు చేస్తున్నారు. పాముల కారణంగా మహిళలు తీవ్ర భయాం దోళనకు గురవుతున్నారు. తమ కాలనీలో వీధి దీపాలు, రోడ్లు ఏర్పాటుచేయడంతో పాటు పిచ్చిమొక్కలు తొలగించడం, డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. వార్డు కౌన్సిలర్ పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టి తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

# బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

## యస్ఐ నరేష్

నడిగూడెం, మేజర్ న్యూస్, బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలుక్క్ తప్పవని ఎస్సై నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రంలో బైక్ మెకానిక్ షాప్ నందు పనిచేస్తున్న బాల కార్మికుని గుర్తించారు. 18 సంవత్సరాలలోపు వయసు గల వారిని పనిలో పెట్టుకోవద్దని షావ్ యజమానికి నోటీసులు ఇచ్చారు. గుర్తించిన బాల కార్మికుడ్ని చైల్డ్ వెల్ఫే ద్వారా పాఠశాలతో చేర్పించే కార్యక్రమం చేపడతారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా బాలలను పనిలో పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారి తులసీరామ్, సభ్యులు విద్యాసాగర్ , వంశి, వెంకట్, పద్మ పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ పోయినవి

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు నుండి రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు 18/7/24 రోజున బస్‌లో ప్రయాణం చేస్తున్న సమయంలో డాక్యుమెంట్ నెంబర్ 4279/1983 అను నెంబర్ గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ కలిగిన బ్యాగ్ పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌లో సంప్రదించండి. బి.లలిత, భర్త శంకర్, సెల్ : 7386999138.

# ఏబిసిడి వర్గీకరణనే ఎమ్మార్పీఎస్ లక్ష్యం

## మేడి పాపయ్య మాదిగ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలొ లక్కీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సదస్సు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ముఖ్య అతిథులుగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరనే అని అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. గత 10 సంవత్సరాల క్రితం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వస్తే వంద రోజులలో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధ కల్పిస్తామని మాట ఇచ్చి మాదిగలను మోసం చేస్తూ ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి వర్గీకరణ అంశాన్ని మాట్లాడకుండా మోసం చేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్యా, ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నందున జాతి వెనుకంజులో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నిర్మాణానికై ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. వర్గీకరణ సాధనకై వచ్చేనెల 9న హాలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని మాదిగలకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన మాదిగల సత్త చాటుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, మేధావుల ఫోరం డాక్టర్ రాజమౌళి, డాక్టర్ మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గెలువయ్య, ఏ దాసి మోహన్ మంచాల యాదగిరి బోట్ల శంకర్, క్యాసగల్ల రమేష్, బూసి మహేష్, బొట్ల శీను, భైరపాక నాగరాజు, సంఘీ స్వామి, రంగాపురం స్వామి, వడ్లకొండ శ్రీకాంత్, గుర్ర మహేందర్ కుమార్, రాష్ట్ర నాయకులు, మహిళా విభాగం అధ్యక్షులు కార్యదర్శి, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు మండల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ స్టేషన్‌లో

# ప్రైవేట్ లాడ్జింగ్ నిర్వాహకులతో సమావేశం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ప్రైవేట్ లాడ్జింగ్ నిర్వాహకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసిన యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ అధికారులు ఈ సమావేశంలో సుమారు 100మంది లాడ్జింగ్ ఓనర్స్ నిర్వాహకులు మీటింగులో పాల్గొన్నారు. ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రమేష్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంకు వచ్చే యాత్రికులను గౌరవించడం మీ మర్యాద పూర్వకంగా చూడాలని నిర్వాహకులకు అందరికి సూచించారు. అలాగే ప్రతీ లాడ్జింగ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ప్రతీ ఒక్కరూ రిజిస్టర్ మెంటేన్ చేసుకోవాలి ఆధార్ కార్డు తప్పనిసరి ఉన్నవాళ్లకే రూమ్స్ ఇవ్వాలి మైనర్‌లకు రూములు ఇవ్వకూడదు, మైనర్ పిల్లలను పనిలో చేర్చుకోవద్దు అని పలు సూచనలు చేశారు. రాత్రివేళల్లో 11,12, దాటిన తర్వాత రోడ్లపైకి ఎవరూ రాకుండా ఉండాలి రోడ్లపై అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లర్లు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకవేళ అలాంటివి జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం తెలియ జేయాలని కోరారు.



# ఆరోగ్య సదస్సును జయప్రదం చేయండి

## రమణ ముదిరాజ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఐభిసి ఛానల్ అధినేత ఏచూరి శైలజ భాస్కర్, మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్, బొమ్మపాల గిరిబాబు, పాముల అశోక్‌లు మాట్లాడుతూ ఈ నెల తేదీ 21 ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఆరోగ్య సదస్సుకు అత్యధిక సంఖ్యలో విచ్చేసి నిత్యజీవితంలో మనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు ఎలా అధిగమించవచ్చో తెలుసుకోవచ్చని మన వంటింట్లోనే ఉన్న నిత్యం మనం వాడే దినుసులు కరివేపాకు మునగాకు తదితర చాలా రకాలతో ఎలా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ? పెస్టిసైడ్స్ వాడకుండా మన పెరట్లో కురాగాయల సాగుతో ఏ విధంగా ఆరోగ్యంగా జీవించొచ్చు, ఇలా ప్రస్తుత కాలంలో ప్రతి ఆహార పదార్థము కల్తే జరుగుతుందని వీటన్నిటికీ పరిష్కారాలు మనకు ఆ రోజు ఆరోగ్య సదస్సులో దొరుకుతాయి కావునా ప్రతి ఒక్కరూ తప్పక రావాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో కందిమల్ల నాగమణి,ముక్కామల నరసింహ, ఎం డీ అజీజ్ షరీఫ్, రవీందర్ రెడ్డి, రమేష్, మహేశ్ తదితరులు పాల్గోన్నారు.

# కోదాడ ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ

## హాస్టల్‌లో సదుపాయాల లేమి పట్ల ఆగ్రహం





కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వార్డెన్‌లు చర్యలు తీసుకోవాలని కోదాడ ప్రత్యేక అధికారి, ఆర్డిఓ సిహెచ్ సూర్య నారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో గల బాలుర ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. హాస్టల్ పరిసరాలు, విద్యార్థులు వుండే గదులు, డైనింగ్ హాల్, వంటగది స్టోర్ రూమ్ పరిశీలించారు. పరిసరాలు డైనింగ్ రూమ్, విద్యార్థుల గదుల్లో అపరిశుభ్రత గమనించి వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం హాస్టల్ లో నేల పై కూర్చొని విద్యార్థులతో మాట్లాడారు. భోజనం మెనూ ప్రకారంగా వడ్డీసున్నారా అని విద్యార్థులను అడగ్గా, విద్యార్థులు భోజనం సరిగా లేదని చెప్పారు. అనంతరం డైనింగ్ హాల్, స్టడీ రూమ్ లు,భోజనం తదితర అంశాలపై సూచనలు చేసారు. మళ్ళీ తనీఖీకి వచ్చే వరకు మెరుగు పరుచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట డిటీ అనీల్ కుమార్,సిసి విక్రమ్, వార్డెన్ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి



## రైతు కారింగుల రాజు

నూతనకల్, మేజర్‌న్యూస్ : పంట పొలాలలో, చేలలో పనిచేసుకుం టున్న రైతులకు ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన రైతు కారింగుల రాజు విద్యుత్ అధికారులను కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ యడవెల్లి నుండి తాళ్ళ సింగారం వెళ్లే రోడ్డు వెంట గల ఎస్ ఎస్ 07 నెంబర్ గల ట్రాన్స్ఫార్మర్ నుండి దాదాపుగా ఐదు పోల్‌ల దూరం రైతుల మోటార్లకు విద్యుత్ అందించే విద్యుత్ తీగలు ఉండగా వాటి మధ్య ఉండవలసిన పోల్స్ లేకపోవడంతో వైర్లు కింద వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు వేయించి రైతులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. విద్యుత్ స్తంభాలకు డీడీలు కట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన ఇంతవరకు అధికారులు స్తంభాలను వేయిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు పొలాల చుట్టూ ఏర్పాటు చేసుకున్న ఫినిషింగ్ వైర్లకు తాకి పోలాలలో విద్యుత్ ఘాతం ఏర్పడుతుందని దానితో రైతులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రైతులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేనట్లయితే సబ్ స్టేషన్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# రక్త దానం మహాదానం

## నీలా గోవర్ధన్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : డాక్టర్ లయన్ నీలా రాజేశ్వరి, లయన్ నీలా గోవర్ధన్ ల జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న రాజేశ్వరి హాస్పిటల్‌లో ఉచిత రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. లైన్స్ క్లబ్ నలగొండ, లైన్స్ క్లబ్ నల్గొండ డైమండ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి వారి సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి పట్టణానికి చెందిన నీలగిరి కళాశాల విద్యార్థినిలు ఉచిత రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఓసారి రక్తదానం చేస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని రక్తదానం చేయడంతో ప్రాణదాతలుగా మిగులు మిగిలిపోతారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తం దొరకడం చాలా కష్టంగా ఉంటుందని ప్రాణపాయ స్థితిలో ఈ రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అంతకుముందు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో విల్స్ అండ్ మిల్స్ అనే కార్యక్రమాలు నిర్వహించి రోగులకు రోగుల సహాయకులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా థైరాయిడ్ టెస్టులు, బోన్ మినరల్ డివిటి టెస్టులను ఉచితంగా చేశారు. లైన్స్ క్లబ్ జిల్లా పట్టణ అధ్యక్షులు డాక్టర్ హరినాథ్ డైమండ్ అధ్యక్షులు గట్టుపల్లి అశోక్ రెడ్డి లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు సంఘం కార్యదర్శిగా మహేష్

అనంతగిరి, మేజర్ న్యూస్ జై తెలంగాణ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ జై భారత్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన గాద మహేష్‌ను గురువారం జాతీయ కమిటీ సభ్యులు డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్టుగా తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షురాలు డి నాగరత్నం చేతుల మీద మహేష్ నియామక పత్రం అందుకున్నారు. ఈ ఆర్టిఐ 2005 చట్టంపై సమావేశం ఏర్పాటు చేసి త్వరలో అవగాహన సదస్సు నిర్వహిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కనకపుడి వెంకటేశ్వరరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గాదే సాయి పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం

## రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణమాఫీని అమలు చేసి రైతుల ఖాతాల్లో నగదును జమ చేయడంతో మండల పరిధిలోని మిర్యాల క్లస్టర్ రైతు వేదికలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించి రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మెంచు చక్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మన్నెం దశరథ, నాయకులు దరిపెల్లి వీరన్న, అనంతుల శ్రీను, ఇరుగు కిరణ్ కుమార్, గుణగంటి వెంకన్న, ఆగిరెడ్డి, కనకటి పల్ల వెంకన్న, కాస శంకర్, మెంచు సోమనస్సు, పల్ల లింగయ్య, యామగాని రమేష్, కనకటి నగేష్, వేల్పుల రఘు, కిరణ్, కొమ్ము రవీందర్, సోమయ్య, శ్రీశైలం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

***భూదాన్‌పోచంపల్లి :*** రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కె దక్కుతుందని డిసిసి



ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో రైతు రుణమాఫీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు పంట రుణాలను మాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేసి చూపించారన్నారు. పోచంపల్లి మండలంలో 2286 మంది రైతులకు పంట రుణాల మాఫీ అవుతున్నాయన్నారు. కేసీఆర్ అడ్డమైన ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రుణమాఫీ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రుణమాఫీ అమలు జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు రుణమాఫీ అమలు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి నర్సింహా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు పాముకుంట్ల దయాకర్, కె.బాలకృష్ణ, డి.బాబు, వెంకటేష్, జె.వెంకటేష్, జంగయ్య,ఎండీ నజీర్, రాజేష్, జూలూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



***చింతపల్లి :*** సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేసిన సందర్భంగా గోడకొండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు సంబరాలు జరుపుకున్నారు. నాగార్జునసాగర్ హైవే మాల్ వెంకటేశ్వర్‌నగర్ మార్కెట్లో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. జిల్లా నాయకులు కొండూరు. పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, నగేష్, మద్దేల కృష్ణ, శ్రీకాంత్, చంటి, పీకే మల్లేపల్లి అశోక్ గౌడ్, ఛేదరకోట భాస్కర్, జంగయ్య, కే.శ్రీనివాస్, మల్లేష్, కృష్ణ, రమేష్, మదార్, రహీం, అన్వర్, మహేష్, శివ, రాజు, కే.జంగయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

***మునుగోడు :*** మండలంలోని రత్తిపల్లి గ్రామంలో రైతు రుణమాఫీపై గ్రామ మాజీ



సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాల నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే కన్నతల్లి లాంటిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నరన్నారు. రాబోయే రోజుల్లో రత్తిపల్లి గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులందరికి తెలియజేసి రుణమాఫీ లబ్దిదారులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామం కాంగ్రెస్ నాయకులు పున్నం లింగయ్య, మిల్క్ సెంటర్ చైర్మన్ బొమ్మగోని స్వామి, బొమ్మగొని బిక్షం, నరసింహ, గాదె బిక్షమయ్య, గౌరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

***చింతపల్లి :*** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే





నేనావత్ బాలు నాయక్ అన్నారు. రైతులకు లక్ష రూపాయలు రుణమాపి సందర్భంగా చింతపల్లిలో బారిర్యాలీ నిర్వహించారు. శుక్రవారం చింతపల్లి గ్రామంలో సాయి బాబా గుడి నుంచి చౌరస్తా వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి, జిల్లా యువ నాయకులు కొండూరు. పవన్ కుమార్, గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

***భువనగిరి :*** ఎన్నికల ముందు రాహుల్ గాంధీ వరంగల్‌కు వచ్చినప్పుడు రైతుల డిక్లరేషన్ సందర్భంగా రూ॥2లక్షల రుణమాఫీ జరుగుతుందని రైతులకు ఇచ్చిన హామీ మేరకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి దఫలో 1లక్షలోపు ఉన్న వారికి రుణమాఫీ చేసిన సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర ఆద్యక్షులు మిద్దెల జితేందర్ పిలుపు మేరకు శుక్రవారం భువనగిరి పట్టణంలోని గంజ్ మార్కెట్ యార్డ్‌లో రైతులు మరియు సేవాదళ్ నాయకులతో కలసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం బాలరాజు మాటలాడుతు ఇచ్చిన హామీలను నేరవేర్చుడం కాంగ్రెస్‌కే సాధ్యం అని,మిగిలిన 1లక్ష కూడ ఆగస్టు 15వ తేదిలోపల రైతులకు రుణమాఫీ చేస్తారని తెల్పారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్,పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవికుమార్,మాజీ మున్సిపాల్ చైర్మనః బర్రె జహంగీర్,భువనగిరి ఆసేంబ్లీ ఇంచార్జ్ ఎండి వజిత్,భువనగిరి పట్టణ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి,భువనగిరి పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాశ్,మండల కార్యదర్శి గోమారి ఎల్లారెడ్డి,ఎండి అమిత్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



***డిండి :*** దేశంలో ఎక్కడ జర్గని ఒకే దపా రెండు లక్షల ఋణమాపి తెలంగాణ







రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దక్కించుకుందని, ముఖ్యంగా ఈ ఘణత రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, నేడు రాష్ట్రంలో రైతులంతా పండుగ జరుపుకుంటున్నారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన శుక్రవారం డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన రైతు వ్యవసాయ ఋుఫమాపి సంబరాల్లో ముఖ్య అథిదిగా పాల్గోన్నారు. అంతకు ముందు ఆయన వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రం వద్ద చేట్లను నాటి సంబరాలను, ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ప్రదర్శనను ప్రాంబించారు. ఆయన ఎడ్లబండిలో, ట్రాక్టర్‌లో ప్రయానించి రైతులను ఉత్సహపరిచారు. ఊరేగింపులో పూర్తి స్తాయిలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ వద్ద ఎర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతు, ఎన్నకల వేల కాంగ్రెస్ పార్టి జాతీయ నాయకులు రాహుల్‌గాంది రైతు బరోసా కార్యక్రమం చేపట్టి కాంగ్రెస్ అదికారంలోకి వస్తే ఎమి చేయనుందో ఆనాడే తేలిపారని వాటిని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పథకాలను ఆమలు చేయడం ప్రజలు గమణించారని దానిలో బాగంగా రెండు రోజలు క్రితం నుండి రాష్ట్రంలో వ్వవసాయ రైతులకు నేరుగా రెండు లక్షల రు॥లను ఒకే దపా మాపి చేసిన ఘణత కాంగ్రేస్ పార్టి రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందని అన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని చావక్‌లు పలికినా పలితం లేదని 15 ఆగస్టు నాటికి ఋణమాపి చేసి తీరుతానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ లోగానే మొదలు పెట్యారని లక్ష లోపువారికి అప్పుడు పైకం పడిందని తెలిపారు. మరో ఐదు రొజుల్లో 1,5 లోపు వారికి వస్తాయని మిగతావి రెండులక్షల వారకి 15 ఆగష్టులోపల వచ్చి తీరుతాయని తెలిపారు. రైతులను ఆదుకునేది కెవలం కాంగ్రేస్ పార్టి అని నేడు రైతులు గమణించారని , గతంలో కల్లబోల్లి కథలు చేప్పిన వారు కాలం గడిపారని వారు ఇచ్చనవి వడ్డికే పోయాయని అన్నారు. ఇంకా రైతులకు రైతు బరోసా క్రింద సం।7రానికి 15 వేల రు॥లు ఇవ్వనుందని అన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామిలను గుర్తచేశారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వారికి ఎంతో మేలు చేసిందని మమిళలు ఆనందంగా వున్నారని అన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్, వంటగ్యాస్ సబ్సిడి, ఆములు గూర్చి వివరించారు. డిండి లోని రైతలకు రావల్సి ఇరిగేషణ్ బూములను త్వరలో రైతులకు పట్టాలు ఇప్పిస్తానని హామి నిచ్చారు. తన చేతులమీదుగా పంపిని కార్యక్రమం చేస్తానని అన్నారు. అనంతరం రాజీవ్‌గాంది విగ్రహానికి పూలమాలవేసి నివాలులు ఆర్పించారు. తదుపరి రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్ఖ, మంత్లు కోటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, బాలునాయక్ చిత్ర పటాలకు పాలభిశేకం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగోండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ ఖాన్, మండల పార్టి అద్యక్షులు నల్లవెల్లి రాజేస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్ రావు, వర్కింగ్ ప్రసిడింట్ బద్దే శ్రీనివాసులు ,సిసి బ్యాంక చేర్మేన టి. నాగార్జున్ రెడ్డి, మండల నాయకులు యాదగిరి రావు, గుర్రం రాములు, దామోదర రావు, బాస్కర్ రెడ్డి, టి. శేఖర్ రెడ్డి,నల్లవెల్లి దామోదర రెడ్డి, లక్పతి నాయక్, మేకల కావన్న, నాగేశ్వర్ రావు, ఎమిరెడ్డి వెంకట రెడ్డి, ఎమిరెడ్డి లక్ష్మమ్మ, మానిక్యమ్మ, బాదమోని శ్రీనివాస గౌడ ఎదుర్ల విజయ్ కుమార్, పోలం లక్ష్మణ్, గడ్డమీది సాయి, సాలయ్య, బీముడు, దినేస్ తదితరులు పాల్గోన్నారు.

# "స్వచ్ఛ భారత్ మిషన్" కార్యక్రమములో పాల్గోన్న చైర్మన్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని 8వ వార్డులోని జమ్‌ఖాన్‌గూడెంలోని ప్రజలతో కలసి కాలనీలో గల సమస్యలను భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,వార్డు కైన్సిలర్ పంగరెక్క స్వామితో కలసి తిరిగినారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటలాడుతు వర్షాకాలం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మురికి నీరు న్వి ఉండ కుండ చూసుకోవాలని,చెత్త చెదారంను కేవలం చెత్త బండిలో మాత్రమే వేయాలని కోరారు. స్వచ్ భారత్ కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని బీచ్ మహల్ పాఠశాలలో సాఫయి అప్‌నావో-బీమారి భాగో కార్యక్రమమును చైర్మన్ ప్రారంబించారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి,వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి,పచ్చల హేమలత జగన్,తదితరులు పాల్గోన్నారు.

# ఆందోల్ మైసమ్మకు తొలి బోనం సమర్పణ



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని దండు మల్కాపూర్ గ్రామములోని ఆందోల్ మైసమ్మ తల్లీ దేవాలయం 19వ వార్షికోత్సవం సందర్భంగా బోనాల వేడుకలు ప్రారంబం అయినాయి. మొదటి రోజున శాలివాహన బోనం అమ్మవారికి పెట్టి, నైవేథ్యం సమర్పించారు. మూడు రోజులు జరిగే బోనాల వేడుకలలో ముందుగా శాలివాహన సంఘం వారు అమ్మవారికి బోనాలు,నైవేద్యం మరియు మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమములో శాలివాహన సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశ్,గౌరవ అధ్యక్షులు మల్కాజిగిరి నరసింహ,మాజీ ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ,సిలువేరు కాశయ్య,మల్కాజిగిరి రమేష్,సిలువేరు అంజయ్య,మల్కాజిగిరి అంజయ్య,సిలువేరు యాదయ్య,మల్కాజిగిర పాపయ్య తదితరులు పాల్గోన్నారు.

# బర్రెలను కోల్పోయిన పేద రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

## - ప్రమోద్ కుమార్



భువనగిరి మేజర్ న్యూస్ ః విద్యుత్ షాక్‌తో భువనగిరి పట్టణం హౌజింగ్ బోర్డు-బహర్‌పేట సమీపంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన పేద రైతు కట్ల యాదగిరికి చెందిన మూడు బర్రెలు చనిపోవడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ బీసీ నాయకులు ప్రమోద్ కుమార్ రైతుతో కలసి చనిపోయిన బర్రెలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాటలాడుతు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ మూడు బర్రెలు చనిపోయినాయని తెల్పారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# చిరస్మర జ్ఞాపకాలు ఫోటోలు

## - చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ః ఈ నెల 26,27,28 తుదిలలో హైద్రాబాద్‌లోని ఎల్బీనగర్‌లోని కేబిఆర్ కన్వెన్షన్ హల్‌లో ఫోటోగ్రాఫర్ల ఫోటో పండుగ జరుగుతున్న సందర్భంగా శుక్రవారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియోషన్ ఆద్వర్యంలో పోస్టర్‌ను మున్సిపాల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజు మాటలాడుతు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గోనాలని,ఫోటోలు చిరస్మరనీయం అని తెల్పారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేణి రవీందర్,మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలు గౌడ్,గౌరవ అధ్యక్షులు విశ్వనాధ్,చంద్రశేఖర్,చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి,ఉడుగు రమేష్,ఉపాధ్యక్షులు గంగాపురం కాటం రాజు, తమ్మకొండ నవీన్,ప్రదాన కార్యదర్శి సుక్క స్వామి,కోశాధికారి వనం బుషి,సహాయ కార్యదర్శి రోషణ, రాఘువేంద్ర గౌడ్,కందగట్ల కృష్ణ,తదితరులు పాల్గోన్నారు.

# సీఎం రేవంత్‌రె డ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నాగారం మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ ఇస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నాగారం మండల ఆర్‌ఎంపీ, పీఎంపీ సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆర్‌ఎంపీ, పిఎంపిల సంఘంలో జోనల్ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల్నీ గుర్తించి గ్రామాల్లో ఉన్న పేదవారికి వైద్య సహాయాలు అందేలాగా ఆర్‌ఎంపీలకు శిక్షణ ఇచ్చి ఉపయోగించుకోవాలని ఆలోచించడం గొప్ప విషయం అని అన్నారు. ఆర్‌ఎంపీలు గ్రామాలలో ఉనికిని కోల్పోతున్న సమయంలో ప్రభుత్వ నిర్ణయం ఎంతో ఊరటం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపి, పీఎంపీల సంఘం నాగారం మండల అధ్యక్షులు తీగుళ్ల ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, నాగేష్ లక్ష్మణ్, ఉపేందర్, మహేష్, రమేష్, రవి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

నడిగూడెం, మేజర్ న్యూస్:ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖా మాత్యులు నలమా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండు మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుగురి నాగరాజు, కసాని శివకృష్ణ, దున్న దినేష్, కాసాని భిక్షం, ఎలుగూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బట్టలు అందించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్




మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టలో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా నేటి వరకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు సంక్షేమ వసతి గృహాలలో ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వ విద్యార్థుల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. తక్షణమే నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం లోపు హాస్టల్ విద్యార్థులకు అందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్వో ఆర్డీవో ఆఫీస్‌ల ముందు నిరాహార దీక్షలను పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, మిర్యాలగూడ డివిజన్ నాయకులు మనీ నాయక్, గణేష్, అరుణ్ సిపాయి, రవి సుమాన్ హరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లను అందించిన డా॥ప్రమీల

భువనగిరి మేజర్‌న్యూస్ః సార్ప్ సంస్ద ఆద్యక్షురాలు డా॥ప్రమీల ఆద్వర్యంలో యంగ్ ఇండియా స్వచ్ఛంద సంస్ద వ్యవస్దాపకులు నరేంద్ర 85వ జన్మదిన వేడుకలను పురష్కరించకుని భువనగిరి పట్టణంలోని గంజ్ హైస్కూల్‌లోని పేద విద్యార్థులకు జామెట్రి బాక్స్‌లను అందించారు. ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్భంగా డా॥ప్రమీల మాటలాడుతు 1966లో యంగ్ ఇండియా ప్రాజెక్ట్‌ను అనంతపురంలో మొదలు పెట్టి అనేక రకాల అబివృద్ధి మరియు సేవా కార్యక్రమములను నిర్వహించారు. కాని వారికి సంతృప్తి కలిగించకపోవడంతో దీర్ఘకాలీకంగా ఉండాలన్న అయన ఆలోచన మేరకు వ్యవసాయ కూలీలకు యూనియన్‌లను ఏర్పాటు చేయడంలో తన సిబ్బందిని సమాయిత్తం చేసి గ్రామ,మండల,జిల్లా,రాష్ట్ర స్దాయిలో యూనియన్‌ల ద్వార ప్రభుత్వాలకు అనుసందానం చేసిన వ్యక్తి అని కొనియాడినారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1990లో యంగ్ ఇండియా కార్యక్రమాలు,యూనియన్‌లను ఏర్పాటు చేయడం వాటిని బలోపేతం చేయడం జరిగినది. మహిళ హక్కుల కోసం మరియు మహిళ సాధికారత,మాక్స్ సోసైటిలను ఏర్పాటు చేసారు. 33శాతం ఆడవారికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో స్కూల్ ఎచ్‌ఎం,ఉపాధ్యాయులు,న్యాయవాది విజయ,కృష్ణవేణి,శ్రీనివాస్ రావు,స్వరూప తదితరులు పాల్గోన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు. బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి.

# ప్రైవేట్ పాఠశాలల బస్సుల ప్రమాదాలను నివారించాలి



మోత్కూర్ మేజర్‌న్యూస్ : ప్రైవేట్ పాఠశాలల బస్సుల ప్రమాదాలను నివారించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య ప్రైవేట్ పాఠశాల యాజమన్యాలను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థుల బస్సుకు దుప్పల్లి వద్ద జరిగిన ప్రమాదం నుండి తృటిలో విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు ఫీజులపై ఉన్న శ్రద్ద విద్యార్థుల జీవితాలపై లేకపోవడం విచార కరమని, విద్యార్థుల తల్లిదండ్రులు అడిగినన్ని ఫీజులు చెల్లిస్తున్న ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఈ ప్రమాదంపై ఆర్టీఓ అధికారులకు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు సురక్షితులైన డ్రైవర్లతో ఫిట్‌నెస్ ఉన్న బస్సులను నడపాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు ముత్తినేని తిరుమలేష్, మామిడాల యాకేష్ ఉన్నారు.

# దత్తప్పగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి



మోత్కూర్ మేజర్ న్యూస్: మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాటలో భాగంగా శుక్రవరాం దత్తప్పగూడెం గ్రామంలో పలు వార్డులను పరిశీలించి ప్రజలను సమస్యలు అడిగితెలుసుకున్నారు. రహదారులు బురదమయంగా మారి నడవలేని పరిస్థితి నెలకొందని, సరైన డ్రైనేజీ లేకపోవడంతో దోమల బెడద ఎక్కువైందని అన్నారు. పల్లె దవఖానా ఉన్న సరియైన వసతులు లేవన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంతో పాటు హెల్త్ సెంటర్ కనీస వసతులు కల్పించాలని కోరారు. దత్తప్పగూడెం నుండి పొడిచేడు వరకు బిటి రోడ్‌వేయాలని, గ్రామంలో రేషన్ డీలర్‌ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మామిడి కృష్ణా, దడిపల్లి ప్రభాకర్, గొలుసుల విజయ్, నీరటి అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ గ్రామ శాఖలు బలోపేతం కావాలి

మునగాల, మేజర్ న్యూస్: భూమి కోసం భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మునగాల పరగణ అమరవీరుల త్యాగాలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలో మునగాల మండల సిపిఐ విస్తతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు పార్టీని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ రాఘవరెడ్డి ఉన్నారు.



"మన వార్డు-మన చైర్మన్"
కార్యక్రమములో భాగంగా

# పోతంశెట్టి వెంకటేశ్వర్లు పర్యటన



భువనగిరి మేజర్‌న్యూస్ఃప్రతి వారం భువనగిరి మున్సిపాల్‌టి చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు వార్డులను కలయ తిరుగుతు,వార్డులలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు పోవడం,అవసరమైతే కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది. ఉదయం 6 గంటల నుండే మున్సిపాల్ కమీషనర్‌తో కలసి వార్డులను కలియతిరిగినారు. ఈ సందర్బంగా చైర్మన్ మాటలాడుతు వార్డులలో ఉన్న సమస్యలను నేరుగా తానే తెలుసుకుని,ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండ చూడాలని ఈ కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు తెల్పారు. ప్రతి రోజు చెత్త ఆటోలు తప్పని సరిగి ప్రతి వార్డులో తిరిగి చెత్తను తీసుకుపోవాలని,ప్రజలు కూడ తమ పరిధిలోని మురికి కాలువలలో చెత్త చెదారం వేయకుడదని తెల్పారు. ముఖ్యమముగా ఈ పర్యటలో భాగంగా ప్రజలకు మౌళిక వసతులు,మంచి నీటి సమస్య లేకెండ చూడాడం,విద్యుత్ దీపాలు ఉండే విధంగా చూడడం,మురికి కాలువలను శుభ్రంగా ఉంచుకోడవం చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలనే ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం అని తెల్పారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో పర్యటించి, ప్రజలు చెప్పె సమస్యలను వినడం జరిగినదని తెల్పారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి,వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,ఇంజనీర్ కొండల్‌రావ్,ఎస్ఐ ప్రసాద్ పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం ముందు సిఐటీయు ఆద్వర్యంలో ధర్నా

## - దాసరి పాండు

భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ కమీటి పిలుపు మేరకు శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం ముందు సిఐటీయు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా దాసరి పాండు మాటలాడుతు అశా వర్కర్లకు పెట్టే పరిక్షను పెట్టే విధానంను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని,కరోనా సమయంలో వారి సేవలు చాలా విలువైనవి అని తెల్పారు. కాని నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు లేవని,వారికి ఫిక్స్ వేతనాలు ఇవ్వాలని,ఇన్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని,పెండింగ్‌లో ఉన్న పారితోషకాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని, అర్హులైన ఆశా వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సహయ కార్యదర్శి లలిత, సంతోష, జ్యోతి, ఆరుణ తదితరులు పాల్గోన్నారు.




# చలో ఢిల్లీ కార్యక్రమమును విజయవంతం చేయండి

## - పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃవచ్చె నెల 5,6 తేదిలలో ఢిల్లీలో జరుగు చలో డిల్లీ కార్యక్రమమును విజయవంతం చేయాలని బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలోని కాలేజీలు,హస్టల్స్ విజిట్ చేసి ఉమెన్స్ కాలేజీ వద్ద విద్యార్దులతో కలసి కరపత్రంను విడుదల చేసారు. అనంతరం మాటలాడుతు బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆద్వర్యంలో పార్లమెంట్ ముట్టడి,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమము ఉంటుంది కాబట్టి లక్షలాధి మంది విద్యార్దులు తరలి రావాలని కోరారు. చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ, బిసి, సనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసారు. దేశంలో ఖాలిగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలని కోరారు. గవర్నమెంట్ సంస్థలలో ప్రైవేటికరణను తీసివేయాలని,బీసీ క్రిమిలేయరన్ తీసివేయాలని,బడ్జేట్‌లో బీసీలకు 5లక్షల కోట్లు కేటాయించాలని,నేటికి రాజకీయంగా 12శాతం కూడ దాటలేదని, ఇకనైన పాలక ప్రభుత్వాలు బీసీలకు తగిన న్యాయం చేయకపోతే ఉద్యమాలు పెద్ద ఎత్తున్న నిర్వహిస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో బీసీ సంఘం నాయకులు మధు, సాగర్, ఎలీషా,మనీషా రెడ్డి, మాధూరి,సంగీత తదితరులపాల్గోన్నారు.

# నల్లబెల్లి బలరాం సేవలు మరువలేనివి

## - ఎండి జహంగీర్



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ఃఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి నల్లబెల్లి బలరాం అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెల్పారు. నల్లబెల్లి బలరాం మరణించడంతో చైటుప్పల్ మున్సిపాల్ పట్టణంలోని హనుమాన్ నగర్‌లోని అయన స్వగృహంలో అయన బౌతిక దేహనికి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్బంగా జహంగీర్ మాటలాడుతు బలరాం చిన్నతనం నుండి వామపక్షాల భావజాలంతో పెరిగిన వ్యక్తి అని,అసమానతలకు వ్యతిరేఖంగా పోరాడిన వ్యక్తి అని,పేదరికం నుండి పట్టదలతో చదువుకుని ,ప్రభుత్వ ఉద్యోగం పోంది ,ఉద్యోగం చేస్తునే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోరి ఉపాధ్యయ రంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన వ్యక్తి అని కొనియాడినారు. ఉమ్మడి నల్లగొండ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా పని చేసి ఉపాధ్యయులకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. బలరాంకు నివాళ్ళులు అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమీటి సభ్యులు బట్టుపల్లి అనురాధ,నరసింహ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేషం,మండల కార్యదర్శి గడ్డం వెంకటేశం,డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు పల్లె మధుబాబు,నాయకులు రాగిరి కిష్టయ్య,ఆదిమూలం సందీశ్వర్,బోయి యాదయ్య,రత్నం శ్రీకాంత్ ,నేరడి మహేష్,తీగుళ్ళ శ్రీనివాస్ పాల్గోన్నారు.

సూర్య



# సాంకేతిక విద్యతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**- ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ మహిళా కళాశాల**

**- సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి**

**- కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ**




కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నత విద్యా ప్రమాణాలతో సాంకేతికను విద్యను అందించే ఏకైక ఇంజనీరింగ్ మహిళా కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అని చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిప్లమా కోర్సుతో త్వరగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు. కళాశాల నుండి డిప్లమా పూర్తి చేసిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణారావు, హెచ్ ఓడీలు రమేష్ నరేశ్ రెడ్డి స్రవంతి, జనార్దన్, అధ్యాపకులు పాల్గొన్నారు.




# నీటి సమస్యను తీర్చిన మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : వడపర్తి గ్రామములో మంచి నీటి సమస్య తలేత్తడంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామములోని బావిలోని పూడికను శుక్రవారం తీయించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాటలాడుతు గ్రామములో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకు వస్తే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సహకారంతో సమస్యను పరిష్కరిస్తాను అని తెల్పారు. ఈ కార్యక్రమములో ఎర్ర మహేష్, ముడుగుల ఆనంద్, జూపల్లి సురేష్, మెడబోయిన చింటు, అంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం అర్చకులు నిర్వహించారు. శుక్రవారం కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 11,362,167.

# కాంగ్రెస్ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక**




కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేసి కార్యాలయ అధికారి కరుణకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు అనేక రకమైనటువంటి హామీలు ఇచ్చి ఈరోజు వరకు అందులో కొన్నింటినీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు. తక్షణమే మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని అన్నారు. ఈరోజు వరకు కళ్యాణ లక్ష్మి, ఒంటరి మహిళలకు 2,500 ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఒంటరి మహిళలకు 2500 ఇయ్యకపోవడం వల్ల ఏ బతుకుదెరువుకు లేని వాళ్ళకు ఏ ఆధారం లేకుండా ఉండి జీవనం గడపడం ఇబ్బందిగా మారిందిఅన్నారు. అదేవిధంగా పేదవాళ్ల ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తే కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారము ఇస్తానని కాంగ్రెస్ పార్టీచేసిన వాగ్దానంనెరవేర లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ హుజూర్నగర్, కోదాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, పావని, శ్యామల, దుర్గ, అలివేలు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వారంలో డిండికి 108 వాహనం అందిస్తా

**త్వరలో అంగడి బజారు రోడ్డును వేయిస్తా**

***డిండి ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకలకు మార్చుత***

**దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్**




డిండి, మేజర్‌న్యూస్ ; జర్గిన అసెంబ్లి, పార్లమెంటు ఎన్నికల్లో డిండి ప్రజలు కాంగ్రెస్ పార్టికి బలమైన మేజార్టి ఇచ్చారని వారికి నేను ఋణపడి వుంటానని, అందుకు వారికి ఎన్నికల వేల ఇచ్చిన హామిలను తుచా తప్పకుండా నేరవుర్చుటకు సింద్దంగా వున్నానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన శుక్రవారం డిండి మండల కేంద్రంలో కాంగ్రేస్ రైతులతో నిర్వహించిన రైతు ఋణ మాపి సంబరాల్లో ముఖ్య అథిదిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా రాజీవ్‌చౌక్ వద్ద రైతులను గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడుతు , డిండి ప్రజలకు ఇచ్చిన హామి మేరకు అంగడి బజారు రోడ్డును పిడబ్ల్యూడి ట్యాంక నుండి అంగడి బజారు మీదుగా వ్యవసాయ క్షేత్రం వరకు డబల్ రోడ్డును వేయిస్తానని , డిండి మండల కేంద్రంలో వున్న ప్రభుత్వ వైద్యశాలను 10 పడకల నుండి 30 పడకల ఆసుపత్రిగా మార్చుతానని, వారం పది రోజుల్లో 108 వాహనాన్ని అందిస్తానాని అన్నారు. ఆంగ్రేస్ పార్టి అమ్మ సోనియమ్మ ఇచ్చిన ఆరు పథకాలను ఇప్పటికే అమలు చేవామని మిగిలిన వాటిని వంతులవారిగా పూర్తి స్తాయిలో ఆమలు చేస్తామని తెలిపారు. గృహజ్యోతి పతకం ఆమలు ఎవరికి అందకున్న నా వద్దకు రావచ్చని తప్పని సరిగా అందే విదంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. డిండి గ్రామ, మండల ప్రజలు కాంగ్రేస్ పార్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీ ఎమ్మెల్యే బాలునాయక్ మీ అండదండలు వుండాలని కొరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మండల పార్టి అధ్యక్షులు రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు డి. వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు సిరిజ్‌ఖాన్, యాదగిరి రావు, బద్దేల శ్రీను, గుర్రం రాములు, నల్లవెల్లి దామోదర్ రెడ్డి, బాస్కర్ రెడ్డి, కుర్మా రెడ్డి, యాదగిరి రావు,టి.నాగార్జున్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మేకల కాశన్న, శ్రీనివాస్‌గౌడ్, బీముడు, లక్పతినాయక్, సాలయ్య, పోలం లక్ష్మణ్,పోల వెంకటేశ్, సాయి, దినేశ్ పాల్గోన్నారు.



# వేప చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం అధికారులు పట్టించుకోరూ

**- గాలి దుమారంతో ఊగులాడుతున్న చెట్టు కొమ్మలు**

**- బిక్కు బిక్కుమంటూ గడుపుతున్న కుటుంబాలు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కచలాపురం గ్రామంలో గ్రామం నడి బొడ్డున ఉన్న ఆంజనేయస్వామి గుడి పక్కన ఉన్న యాప చెట్టుతో ప్రమాదం పొంచి ఉన్నట్లు గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అధికారులు చొరవ తీసుకొని సగం చెట్టు వరకు కొట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిగిలిన చెట్టును అలాగే ఉంచారని విమర్శలు వస్తున్నాయి. సగం చెట్టు కొట్టడం వలన చెట్టు మొదలులో పట్టు కోల్పోయి గాలి దూమరానికి ఊగిసలాడుతుతూ పక్కనే ఉన్న ఇండ్ల మీద పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతి రోజూ బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నామని, ఎప్పుడు కూలి పోతుందని భయ బ్రాంతులకు గురి అవుతునట్లు తెలుపుతున్నారు. ఇకనైనా మండల, జిల్లా అధికారులు, పట్టించుకోని ఆంజనేయ స్వామి గుడి స్లాబ్ లెవెల్ వరకు చెట్టు కొమ్మలను తొలగించాలని గ్రామానికి చెందిన పందుగ రాజు, మాజీ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డిలు కొంత మంది అధికారులను వేడుకుంటున్నారు.